జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | మంగళవారం 6 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# కల్తీ సారా..

## నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలులో తనిఖీలు

## 2 టన్నుల నల్లబెల్లం, రెండు క్వింటాళ్ల పటికను స్వాధీనం

**నిజామాబాద్**

నాందేడ్ నుంచి విశాఖకు తరలుతున్న నల్లబెల్లాన్ని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. నిజామాబాద్ రైల్వేస్టేషన్‌లో ఆగిన రైలులో తనిఖీలు చేపట్టి.. 2 టన్నుల నల్లబెల్లం, రెండు క్వింటాళ్ల పటికను స్వాధీనం చేసుకున్నారు. ఉమ్మడి జిల్లాలో కొన్నేళ్ల క్రితం వరకు కనుమరుగైందనుకున్న నాటుసారా వ్యాపారం మళ్లీ చాపకింద నీరులా జోరందుకుంటోంది. ముఖ్యంగా భీమ్‌గల్ వంటి సరిహద్దు ఏజెన్సీ తండాలు, వాగులు, చెరువులు, అటవీ ప్రాంతాలు సారా తయారీదారుల స్థావరాలుగా మారాయి. గిరిజన పల్లెలు, సామాన్య కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఛిన్నాభిన్నమవుతున్నాయి. నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో నల్లబెల్లం, పటిక వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది. లీటరు నాటుసారాను రూ.200-400 వరకు విక్రయిస్తున్నారు. ప్రభుత్వ మద్యం ధరలు పెరగడంతో కూలీలు, పేదవర్గాల వారు చౌకగా లభించే గుడుంబాకు మళ్లీ రుచిమరుగుతున్నారు. కొందరు బట్టీల నిర్వహణను ఉపాధి అవకాశంగా మార్చుకున్నారు.

మహారాష్ట్రతో పాటు సరిహద్దు జిల్లాల వ్యాపారుల ద్వారా నల్లబెల్లం, పటిక తండాల్లోని బట్టీలకు చేరుతోంది. గతంలో ఈ వ్యాపారం చేసినవారు ప్రస్తుతం సిండికేట్ అవతారందాల్చారు. వండిన సారాలో మిథనాల్ వంటి విషరసాయనాన్ని మత్తు కోసం కలుపుతుండగా, దాన్ని తాగేవారి ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. నేత్ర, నాడీ వ్యవస్థతో పాటు ఊపిరితిత్తులు దెబ్బతిని బాధితులు ఆసుపత్రుల పాలవుతున్నారు. భీమ్‌గల్ మండలంలోని కారేపల్లి తండా, దేవునిపల్లి తండాలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి 11 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. 150 లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. నలుగురిపై కేసు నమోదైంది. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి 220 కిలోల నల్లబెల్లం, 64 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. ఓ వ్యాపారిని అరెస్టు చేశారు.

**మూలాలను దెబ్బకొట్టి.. చైతన్యం తేవాలి**

ఎక్సైజ్, పోలీస్ శాఖలు నల్లబెల్లం, పటిక రవాణా మూలాలను ఛేదించాలి. బైండోవర్ తర్వాత బయటకు వచ్చేవారిపై నిఘా కొనసాగించాలి. మళ్లీ దందా కొనసాగిస్తే పీడీయాక్టు ప్రయోగించాలి. తండాల్లో యువతకు ఉపాధి కల్పించాలి. మత్తును పారదోలేలా మహిళలను చైతన్య పరచాలి.

# చివరి ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు

## 25వ నంబర్ కెనాల్‌లో అడ్డంకులు తొలగింపు..

## మరో రెండు రోజులు నీరు కొనసాగించాలని పోచారం ఆదేశం



**బాన్సువాడ, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** నిజాంసాగర్ 25వ నంబర్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కెనాల్ ద్వారా నీరు సక్రమంగా అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని కొల్లూరు, నాగారం, దామరంచ, అన్నారం గ్రామాల రైతులు పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యను తెలుసుకున్న పోచారం శ్రీనివాసరెడ్డి వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి 25వ నంబర్ కెనాల్‌ను పరిశీలించి, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టి, వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టారు. దీంతో కెనాల్‌లో నీటి ప్రవాహం మెరుగుపడి చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరింది. కొల్లూరు, నాగారం, దామరంచ, అన్నారం గ్రామాల పరిధిలోని రైతుల పొలాలకు నీరు చేరడంతో చివరి దశలో ఉన్న పంటలకు ఎంతో ప్రయోజనం చేకూరింది. ఇప్పటికే పంటలు కీలక దశలో ఉన్న సమయంలో సాగునీరు అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో అయ్యప్ప సేవకు నూతన శక్తి



**బీర్కూర్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**

అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్--ఆలియాబాద్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఆదివారం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన స్వాములు, గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలోని సుమారు 12 జిల్లాల నుంచి ప్రతినిధులు సమావేశానికి హాజరై ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంతో పాటు భక్తులను మరింత ఐక్యం చేసేందుకు కృషి చేయాలని నిర్ణయించారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన అవసరం



## భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కరపత్రం ఆవిష్కరణ

## ప్రజలకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగకరం

## : ఎస్సై దేవేందర్

**భిక్కనూరు, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** సమాచార హక్కు చట్టం--2005పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖల నుంచి తమకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందేందుకు ఈ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భిక్కనూరు ఎస్సై దేవేందర్ అన్నారు. సోమవారం భిక్కనూరు పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం--2005 అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# తెలంగాణలో అయ్యప్ప సేవకు నూతన శక్తి

**చిన్ముద్ర సేవా ట్రస్ట్ నూతన కార్యవర్గం ఏర్పాటు..**
**సేవా, ధార్మిక కార్యక్రమాల విస్తరణకు నిర్ణయం**

**బీర్కూర్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):** అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసేందుకు అఖిల భారత అయ్యప్ప చిన్ముద్ర సేవా ట్రస్ట్ తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసింది. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట్--ఆలియాబాద్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద ఆదివారం తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన స్వాములు, గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. తెలంగాణలోని సుమారు 12 జిల్లాల నుంచి ప్రతినిధులు సమావేశానికి హాజరై ట్రస్ట్ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గ కమిటీలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు అయ్యప్ప స్వామి సేవా కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంతో పాటు భక్తులను మరింత ఐక్యం చేసేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. సమావేశంలో శబరిమలలో కొనసాగుతున్న మహా అన్నదాన కార్యక్రమంపై ప్రత్యేకంగా చర్చించారు. అయ్యప్ప భక్తులకు నిరంతర సేవలు అందించేలా అన్నదాన కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. అదేవిధంగా భవిష్యత్తులో సేవా, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలను మరింత పెద్ద ఎత్తున చేపట్టాలని ప్రతినిధులు తీర్మానించారు.

**నూతన రాష్ట్ర కార్యవర్గం**



తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా వెంకటేష్ గురుస్వామి (చింతల్), గౌరవ అధ్యక్షులుగా వేణుగోపాలరావు గురుస్వామి (జీడిమెట్ల), అధ్యక్షులుగా బొబ్బర్ల సురేష్ స్వామి (మేడ్చల్) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుత్త చంద్రశేఖర్ గురుస్వామి (ఖమ్మం), కోశాధికారిగా పృథ్వి స్వామి (హైదరాబాద్) బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా బుర్ల శ్రీనివాస్ (భద్రాద్రి కొత్తగూడెం), ఆకుల వెంకటేష్ (మేడ్చల్), కంచోజు సత్యనారాయణ (నిజామాబాద్), మంత నరేంద్ర చారి (సిద్దిపేట్) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా అమరేంద్ర చారి (సంగారెడ్డి), వెల్ది నాగరాజు (వరంగల్), ప్రాంతీయ కార్యదర్శులుగా నరసింహారావు (ములుగు), పల్లె నిఖిల్ (నిజామాబాద్), నాల్ల నరసింహారావు (మహబూబాబాద్), మణిపుత్ర మహేష్ నియమితులయ్యారు. వాలంటరీ కమాండెంట్‌గా పోతురాజుల వెంకట్రావు (భద్రాద్రి కొత్తగూడెం), పి ఆర్ ఓ గా శేఖర్ స్వామి (భద్రాద్రి కొత్తగూడెం) బాధ్యతలు చేపట్టారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా శంకర్ స్వామి, వంగరి గోపి, సోమిరెడ్డి, సాయం శ్రీనివాసరావు, నటరాజ్ స్వామి, శ్రీకాంత్ శర్మ, జుంజునూర్ బాబురావు, శ్రీనివాసరావు, శ్రీపతి నరసింహారావు, టీ . కృష్ణ, కంచనపల్లి నగేష్, కే. రవీందర్, రామ్ చందర్, నల్ల మాస రవికుమార్, కమ్మరి రాజు, ఇర్ప రాజు, కానూరి దేవిదాస్, సాయి స్వామి తదితరులు ఎన్నికయ్యారు.

**ఘనంగా పాల్గొన్న ప్రముఖులు**

సమావేశానికి ముఖ్య అతిథులుగా రుద్ర కోటేశ్వరరావు, పైలా ఆది మోహన్ రెడ్డి, కర్క సిద్దు, బ్యాల ఈశ్వరయ్య, అనంతరావు, బాలు లెంకల, వైకుంఠరావు, పిట్ట శ్రీహరి, చంటి గురుస్వామి, వాక చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. చిన్ముద్ర కుటుంబ సభ్యులు, వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన గురుస్వాములు, ట్రస్ట్ సభ్యులు, అయ్యప్ప భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కార్యవర్గం ట్రస్ట్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అయ్యప్ప భక్తులను ఏకతాటిపైకి తీసుకువచ్చి సేవా కార్యక్రమాలను బలోపేతం చేయాలని సంకల్పించింది. సేవ, ధర్మం, ఆధ్యాత్మికతను ప్రధానంగా చేసుకుని అయ్యప్ప భక్తులకు మరింత విస్తృతమైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. గురుస్వాముల మార్గదర్శకత్వంలో భక్తుల ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ శబరిమలతో పాటు తెలంగాణలోనూ వివిధ సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సమావేశంలో ఆకాంక్షించారు.

## హనుమాన్ ఆలయం ఎదుట మాంసం దుకాణాలు తొలగించాలి



**ప్రజావాణిలో ఎంపీడీఓకు గ్రామస్తుల వినతి**

**బీర్కూర్, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలోని గాంధీచౌక్‌లో హనుమాన్ ఆలయం ఎదురుగా కొనసాగుతున్న మాంసం విక్రయ దుకాణాలను తొలగించాలని కోరుతూ గ్రామస్తులు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపీడీఓ శ్రీనిధికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సుధాకర్ యాదవ్, ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ.. హనుమాన్ ఆలయం ఎదురుగా మాంసం దుకాణాలు కొనసాగుతుండటంతో ఆలయానికి వచ్చే భక్తులు, స్థానిక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. మాంసం వ్యర్థాలను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల పరిసరాల్లో అపరిశుభ్రత నెలకొనే అవకాశం ఉందని, ఆలయ పరిసరాల ప్రశాంత వాతావరణం దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఆలయం పరిసరాల్లో పరిశుభ్రత, ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని మాంసం విక్రయ దుకాణాలను మరో ప్రాంతానికి తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సమస్యను పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, గొల్ల రాజు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ తరగతిలో ప్రారంభం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 5** లింగంపేట మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2026- 27 విద్యా సంవత్సరానికి ఓపెన్ ఎస్ఎస్సి, ఇంటర్ వారాంతపు తరగతులు ప్రారంభమయ్యాయి. హెచ్‌ఎం కో- ఆర్డినేటర్ ఎంఏ వహీద్ సిద్ధికి తెలిపారు బడి మానేసిన వారికి చదువు కొనసాగించేందుకు ఓపెన్ స్కూల్ మంచి అవకాశం అన్నారు ఏడాదిలో 30 క్లాసులు ఉంటాయని అభ్యాసకులు క్రమం తప్పకుండా హాజరు కావాలని సూచించారు అనంతరం పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.

## ప్రధాన వీధుల్లో నూతన వీధి దీపాల ఏర్పాటు



**ప్రజాజ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 5** లింగంపేట గ్రామంలోని ప్రధాన వీధుల్లో నూతన విధి దీపాలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ కౌడ రవీందర్ తెలిపారు, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తన ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలు బిగించినట్లు పేర్కొన్నారు గ్రామాభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, అరుణ్, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు

## ఘనంగా ఆర్ఎస్ఎస్ శాఖల సాంఘిక్



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 5** లింగంపేటలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల శాఖ సప్తాహం లో భాగంగా తాడ్వాయి ఖండ్ ఆధ్వర్యంలో శాఖల సాంఘిక్ నిర్వహించారు ఖండ్ కుటుంబ ప్రబోధన్ భాస్కర్ మాట్లాడుతూ యువత గ్రామాల్లో శాఖలు నిర్వహించాలని వ్యక్తి నిర్మాణంతోనే దేశ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు ఖండ్ కార్యవాహ వజీర్ మారుతీరావు, శారీరక్ ప్రముఖ రంజిత్, కొత్త దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజావాణిలో 109 ఫిర్యాదులు





**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)**కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 109 ఫిర్యాదులు, వినతులు అందాయి. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులో చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వారి సమస్యలను సానుకూలంగా విని నిబంధనల పరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డిప్యూటీ శిక్షణ కలెక్టర్ రవితేజ, డీఆర్ఓ పాండు, సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగన్న మెట్ల బావి అభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ



**ప్రజా జ్యోతి, లింగంపేట్ అక్టోబర్ 5** లింగంపేట్ మండలంలోని చారిత్రాత్మక మెట్ల బావి అభివృద్ధిపై ప్రత్యేక చొరవ తీసుకోనున్నట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు, ఈ సందర్భంగా మెట్ల బావి అభివృద్ధిపై ఆర్కిటెక్చర్ నిపుణులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు, నాగన్న మెట్ల బావిని అభివృద్ధి చేసి పర్యాటకుల కోసం కోసం పర్యాటక కేంద్రంగా ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## డ్రైవర్ నిర్లక్ష్యంతో బోల్తా పడిన కారు



**ప్రజా జ్యోతి లింగంపేట్ అక్టోబర్ 5** లింగంపేట మండలంలోని ముస్తాపూర్ గ్రామ సమీపంలోని మూలమలుపు వద్ద ఆదివారం రాత్రి బెలోనో కారు అదుపుతప్పి రోడ్డు ప్రక్కన దర్గాను ఢీకొని బోల్తా పడింది కామారెడ్డి-ఎల్లారెడ్డి రహదారిపై జరిగిన ఈ ఘటనలో దర్గా పూర్తిగా ధ్వంసం అయింది, డ్రైవర్ కు స్వల్ప గాయాల కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు, ప్రమాదాల నివారణకు మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

## ఏకలవ్య పాఠశాల రాష్ట్రస్థాయిలో నంబర్ వన్‌గా నిలపాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)** పాఠశాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్కామారెడ్డి గాంధారి ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలను రాష్ట్రస్థాయిలో నంబర్ వన్‌గా నిలిపేందుకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల జిల్లా స్థాయి పాలక మండలి సమావేశంలో పాఠశాల ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. పాఠశాలలోని సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయి పాలక మండలి సభ్యులు వారానికి ఒకరు చొప్పున పాఠశాలను సందర్శించి, అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పించాలని సూచించారు. పాఠశాలలో చేపడుతున్న ఇంజినీరింగ్ పనులను ఈ నెలలోనే పూర్తి చేస్తామని డీఈఈ సంపత్ కుమార్ కలెక్టర్‌కు వివరించారు. తదుపరి పాలక మండలి సమావేశాన్ని జనవరిలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి చందర్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి పి. చంద్రశేఖర్, ప్రాంతీయ సమన్వయ అధికారి గంగారాం నాయక్, జిల్లా సంక్షేమ అధికారి సౌజన్య, ప్రధానాచార్యులు శ్యామలదేవి, అమర్ సింగ్, మాధవరావు, రవీంద్ర కుమార్, సంతోష్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన గిరిజన విద్యార్థి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)** హిమాచల్ ప్రదేశ్‌లోని తరంగ్ 2 అతి ఎత్తైన పర్వతాశీ 6,021 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించిన గిరిజన విద్యార్థి బన్నీని సన్మానించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్రాజంపేట మండలం ఎల్లాపూర్ తండాకు చెందిన తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల, కామారెడ్డిలో బీకాం తుది సంవత్సరం చదువుతున్న విశ్లావత్ బన్నీ హిమాచల్ ప్రదేశ్‌లోని 6,021 మీటర్ల ఎత్తైన పర్వతాన్ని అధిరోహించి చారిత్రాత్మక ఘట్టాన్ని నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థి విశ్లావత్ బన్నీని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యతో పాటు సాహస క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ జిల్లాకు గుర్తింపు తీసుకురావడం అభినందనీయమన్నారుబన్నీ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇతర విద్యార్థులు కూడా తమ ప్రతిభను వివిధ రంగాల్లో చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవునిపల్లిలో మాజీ సర్పంచ్ నీట్టు వెంకట్రావు జన్మదిన వేడుకలు





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** దేవునిపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు నీట్టు వెంకట్రావు జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి దేవునిపల్లిలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని 10, 12, 35 వార్డులకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకట్రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. అనంతరం టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. నీట్టు వెంకట్రావును శాలువాలతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేవునిపల్లి గ్రామ అభివృద్ధిలో మాజీ సర్పంచ్ నీట్టు వెంకట్రావు చేసిన సేవలను కొనియాడారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఆయనకు మరిన్ని ఉన్నత అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు ఉరుదొండ నరేష్, నీలం వెంకటి, మరికంటి స్వామి, నాగళ్ళ రాజయ్య, ఆరిఫ్, నీలం రవి, మచ్చ రాజయ్య, సాయి, నాగళ్ళ భాను, ఇంజమూరు దత్తాత్రి, జోసప్ప, ముజ్జు, నీట్టు శ్రీకాంత్, సన్నీ, నీట్టు కిషోర్, సంతు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహన అవసరం

**భిక్కనూరు పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కరపత్రం ఆవిష్కరణ**

**ప్రజలకు సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగకరం**

**: ఎస్సై దేవేందర్**

**భిక్కనూరు, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** సమాచార హక్కు చట్టం--2005పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ శాఖల నుంచి తమకు అవసరమైన సమాచారాన్ని చట్టబద్ధంగా పొందేందుకు ఈ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భిక్కనూరు ఎస్సై దేవేందర్ అన్నారు. సోమవారం భిక్కనూరు పట్టణంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచార హక్కు చట్టం--2005 అవగాహన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ. సలీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సామాన్య, పేద ప్రజలకు ఎంతో అండగా నిలిచే చట్టమని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యలకు సంబంధించిన వివరాలు తదితర అంశాలపై పారదర్శకతను పెంచేందుకు సమాచార హక్కు చట్టం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా భిక్కనూరు మండలంలోని వివిధ గ్రామాల్లో సమాచార హక్కు చట్టం--2005పై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు సలీం తెలిపారు. చట్టంలోని నిబంధనలు, దరఖాస్తు విధానం, ప్రజలు కోరుకునే సమాచారాన్ని ఎలా పొందాలి అనే అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై దేవేందర్ మాట్లాడుతూ భిక్కనూరు మండలంలోని ఆయా గ్రామాల్లో సమాచార హక్కు చట్టంపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ. సలీంను ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలు తమకు అవసరమైన సమాచారాన్ని చట్టపరమైన విధానంలో కోరుకోవచ్చని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన సమాచారాన్ని పొందేందుకు ప్రజలు సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్నట్లయితే, నిబంధనల ప్రకారం 30 రోజుల గడువులో సమాచారాన్ని పొందే అవకాశం ఉంటుందని ఎస్సై దేవేందర్ వివరించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకుని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



అనంతరం సమాచార హక్కు చట్టం--2005పై రూపొందించిన అవగాహన కరపత్రాన్ని ఎస్సై దేవేందర్, రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ. సలీం తదితరులు ఆవిష్కరించారు. ప్రజలకు సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించేందుకు భవిష్యత్తులో కూడా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మహిళా కార్యదర్శి యు. భాగ్యలక్ష్మి, భిక్కనూరు పోలీస్‌స్టేషన్ సిబ్బంది, సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబాపై ఎక్సైజ్ దాడులు





**2 లీటర్ల గుడుంబా.. 10 లీటర్ల బెల్లం పానకం స్వాధీనం**

**గాంధారి, అక్టోబరు 05(ప్రజాజ్యోతి )** గాంధారి మండలంలోని రాంపూర్ గడ్డ తండాలో గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కామారెడ్డి ఆదేశాల మేరకు సీఐ మంగమ్మ ఆధ్వర్యంలో సిబ్బంది సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా వివిధ కేసులకు సంబంధించి 2 లీటర్ల గుడుంబా, 10 లీటర్ల బెల్లం పానకం లభించినట్లు సీఐ మంగమ్మ తెలిపారు.గుడుంబా విక్రయాలకు పాల్పడుతున్న నలుగురు వ్యక్తులను గాంధారి తహసీల్దార్ రేణుక చౌహన్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. బైండోవర్ అయిన వారిలో రమావత్ లక్ష్మి, తేజావత్ సంగి, నేనావత్ ప్రకాష్, రమావత్ సోమ్‌లాల్ ఉన్నట్లు సీఐ తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని ఎక్సైజ్ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది సోమయ్య, అనిల్,వెంకటేశం,తదితర సిబ్బంది లు పాల్గొన్నారు.

# ఉగ్రవాయిలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు కార్యక్రమం





**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా అర్హులైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణానికి శుభారంభ సూచకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్ల వద్ద ముగ్గులు వేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ప్రజలు పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా గ్రామ పంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు, సహాయ సహకారాలు అందించేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ముందుండాలని నిర్ణయించారు. పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్ ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు



**అధికారులకు వినతిపత్రాలు అందజేసిన గ్రామస్తులు**

**బీర్కూర్, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి నాలుగు ఫిర్యాదులు అందాయి. వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ఎంపీడీఓ శ్రీనిధికి వినతిపత్రాలు సమర్పించారు. ప్రధానంగా బీర్కూర్ గాంధీచౌక్‌లోని హనుమాన్ ఆలయం ఎదురుగా కొనసాగుతున్న మాంసం విక్రయ దుకాణాలను తొలగించాలని గ్రామస్తులు కోరారు. ఆలయం ఎదురుగా మాంసం దుకాణాలు ఉండటంతో భక్తులు, ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, ఆలయ పరిసరాల్లో పరిశుభ్రత, ప్రశాంత వాతావరణం దెబ్బతింటోందని తెలిపారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దుకాణాలను మరో ప్రాంతానికి తరలించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రజలకు సంబంధించిన ఇతర సమస్యలపై కూడా గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలను పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు నమోదు చేసుకుని సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ శ్రీనిధి తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి ఒకే దరఖాస్తు



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. అయితే సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి కేవలం ఒకే ఒక దరఖాస్తు అందింది. ఈ దరఖాస్తు మున్సిపల్ శాఖకు సంబంధించిన సమస్యపై రావడంతో అధికారులు దానిని స్వీకరించి సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దరఖాస్తులో పేర్కొన్న సమస్యను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, అభ్యంతరాలు, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఇబ్బందులు, వివిధ శాఖల పరిధిలోని సమస్యలను ప్రజావాణి కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎంపీడీవో హెప్సీబా రాణి, కామారెడ్డి తహసీల్దార్ హేమబిందు, కామారెడ్డి ఎంపీవో త్రివేద్ పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులు సంబంధిత సిబ్బందికి సూచించారు.

# చిన్నమల్లారెడ్డిలో ఇందిరమ్మ ఇంటి ముగ్గు కార్యక్రమం




**పేదల సొంతింటి కల సాకారం దిశగా ప్రభుత్వం చర్యలు**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన ముగ్గు వేసే కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా చర్యలు కొనసాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఇంటి నిర్మాణానికి ముగ్గు వేయడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమైంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజాగౌడ్, ఉపసర్పంచ్ స్వప్న లక్ష్మీనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. అలాగే మాజీ సర్పంచ్ రామగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ఆనందరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కమ్మరి సిద్ధరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండటంతో అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని నాయకులు సూచించారు. గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.

# పోషకాహారంతోనే చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యం







ప్రతి కుటుంబం సమతుల్య ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

పోషణ్ మాసం కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 5 ప్రజా జ్యోతి** పోషకాహారం తీసుకోవడం ద్వారా చిన్నారులు ఆరోగ్యంగా ఎదగడంతో పాటు మహిళలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు అవకాశం ఉంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ అన్నారు. పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహించిన పోషణ్ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మహిళలు, చిన్నారులకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రతి కుటుంబం చిన్నారులకు సమతుల్య ఆహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు కూడా పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార సేవలను మహిళలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల సేవలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పోషకాహారంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

గర్భిణీలకు శ్రీమంతం.. ఆడపిల్లలకు బేబీ కిట్లుపోషణ్ మాసం కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టిన ఆడపిల్లలకు బేబీ కిట్లను అందజేశారు. చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లి, బిడ్డ ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను అంగన్‌వాడీ సిబ్బంది వివరించారు. మహిళలు, చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, పోషకాహార కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ బాను ప్రకాష్, సీడీపీఓ సుజాత, ఇన్‌చార్జి డీడబ్ల్యూఓ అధికారి వెంకటేష్, సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు







25వ నంబర్ కెనాల్‌లో అడ్డంకులు తొలగింపు.. మరో రెండు రోజులు నీరు కొనసాగించాలని పోచారం ఆదేశం

**బాన్సువాడ, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి):**నిజాంసాగర్ 25వ నంబర్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు అందేలా రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కెనాల్ ద్వారా నీరు సక్రమంగా అందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని కొల్లూరు, నాగారం, దామరంచ, అన్నారం గ్రామాల రైతులు పోచారం శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సమస్యను తెలుసుకున్న పోచారం శ్రీనివాసరెడ్డి వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి 25వ నంబర్ కెనాల్‌ను పరిశీలించి, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టి, వ్యర్థాలను తొలగించేలా చర్యలు చేపట్టారు. దీంతో కెనాల్‌లో నీటి ప్రవాహం మెరుగుపడి చివరి ఆయకట్టు వరకు సాగునీరు చేరింది. కొల్లూరు, నాగారం, దామరంచ, అన్నారం గ్రామాల పరిధిలోని రైతుల పొలాలకు నీరు చేరడంతో చివరి దశలో ఉన్న పంటలకు ఎంతో ప్రయోజనం చేకూరింది. ఇప్పటికే పంటలు కీలక దశలో ఉన్న సమయంలో సాగునీరు అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకున్న పోచారం శ్రీనివాసరెడ్డికి రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

**మరో రెండు రోజులు నీరు కొనసాగించాలని సూచన**

25వ నంబర్ కెనాల్ చివరి ఆయకట్టు వరకు పూర్తిస్థాయిలో సాగునీరు అందేలా మరో రెండు రోజుల పాటు నిజాంసాగర్ నుంచి కెనాల్‌కు నీటిని కొనసాగించాలని రైతులు పోచారం శ్రీనివాసరెడ్డిని కోరారు. రైతుల అభ్యర్థనపై స్పందించిన ఆయన ఇరిగేషన్ అధికారులకు నీటి సరఫరాను కొనసాగించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.“చివరి ఆయకట్టు రైతు పొలానికి కూడా నీరు అందాలి.. ప్రతి ఎకరం పచ్చగా ఉండాలి” అనే లక్ష్యంతో రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు పోచారం శ్రీనివాసరెడ్డి కృషి చేస్తున్నారని ఆయా గ్రామాల రైతులు పేర్కొన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు చేరడంతో రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో కొల్లూరు, నాగారం, దామరంచ, అన్నారం గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి పీఏసీఎస్‌లో 2026 వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం.

**కోటగిరి, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి.** కోటగిరి మండలం లోనికొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పీ ఏసీ ఎస్ ) కొత్తపల్లి గ్రామంలో 2026 వర్షాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ కొత్తపల్లి సంఘం చైర్మన్ డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోటగిరి మండల తహసీల్దార్ ఎమ్మార్వో కె. గంగాధర్ హాజరయ్యారు. కార్యక్రమంలో సర్పంచులు పి. గంగాధర్ , కోర్ర రవి , వెల్లంకి సీతాకుమారి రంగదాస్ చౌదరి , శ్యామ్ కీ శంకర్ , డైరెక్టర్లు వల్లేపల్లి శ్రీనివాసరావు , గుగులోతు తుకారాం గారు, మండల వ్యవసాయ అధికారి రాజు గారు, ఏ ఈ ఓ, రాంపూర్ షేక్ గౌస్ , ఏఈఓ కొత్తపల్లి ప్రశాంత్ , సీఈవో కమలేష్ , సుదర్శన్ , రైతులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ వెనిగళ్ళ సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం వరి ధాన్యానికి మార్కెట్లో లభిస్తున్న ధరలను దృష్టిలో ఉంచుకొని, దొడ్డు వడ్ల నుంచి సన్న వడ్ల వరకు రైతులకు కనీసం ?4,500 నుంచి ?5,000 వరకు అధికారిక మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఈ అంశంపై పీఏసీఎస్ జనరల్ బాడీ సమావేశంలోనూ, ఇతర సమావేశాల్లోనూ తీర్మానం చేసి, రైతుల తరఫున ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు కూడా ఇదే అంశంపై తీర్మానాలు చేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేస్తానని చెప్పారు. ప్రభుత్వం అధికారికంగా 4,500--?5,000 మద్దతు ధరను ప్రకటిస్తే, రైతులకు ప్రభుత్వ కొనుగోలు ద్వారా ఒక భరోసా ఏర్పడటమే కాకుండా, ప్రైవేటు వ్యాపారులు కూడా ఆ ధరకు మించి కొనుగోలు చేసే అవకాశం ఏర్పడుతుందని, తద్వారా రైతులకు మరింత మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని చైర్మన్ పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైవేటు మార్కెట్లో క్వింటాల్‌కు సుమారు 4,000 వరకు ధర లభిస్తున్న పరిస్థితుల్లో, రానున్న రోజుల్లో ధరలు మరింత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ, ప్రభుత్వ మద్దతు ధర ఒక కనీస ధరకు భరోసా కల్పిస్తుందని అన్నారు. “రైతు బాగుంటేనే వ్యవసాయం బాగుంటుంది... వ్యవసాయం బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. రైతుకు సరైన ధర లభించడమే రైతు



కుటుంబానికి నిజమైన భరోసా” అని చైర్మన్ పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యత, తేమ శాతం, మార్కెట్ ధరలను పరిశీలిస్తూ, అందుబాటులో ఉన్న మంచి ధరకు విక్రయించుకోవాలని సూచించారు. రైతుల అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక భద్రతే కొత్తపల్లి పీఏసీఎస్ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏర్పడే పాలకవర్గాలు కూడా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రతిపాదనను కొనసాగిస్తూ, ప్రభుత్వంపై సానుకూల ఒత్తిడి తీసుకువచ్చి రైతులకు మెరుగైన మద్దతు ధర సాధించేందుకు కృషి చేయాలని చైర్మన్ కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల తనిఖీలు

**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి ) అక్టోబర్.** 5.ఇందల్వాయి మండల కేంద్రంలో ఎస్సై సుమలత ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలకు సరైన పత్రాలు లేకుండా నడపడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి ఘటనలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై సుమలత తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని ఆమె పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడిపినా, సరైన పత్రాలు లేకుండా రోడ్డుపైకి వచ్చినా వాహనాన్ని సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్ రఘు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# గర్గుల్‌లో బీఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ సంఘం నాయకులు



గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి)** గర్గుల్ గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో సోమవారం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు చిట్టపురం రవి, నిమ్మ బాబులు, మద్దెల రాజేందర్, నిమ్మ గంగాధర్, చిట్టపురం శేఖర్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిపారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా పార్టీలో చేరిన నాయకులు పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. పార్టీలో చేరిన అంబేద్కర్ సంఘం నాయకులకు పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడెం బాలరాజ్, కొట్టూరి జగదీశ్వర్, ఉపసర్పంచ్ ప్రవీణ్, నిమ్మ శంకర్, యేసు స్వామి, మనోజ్, జీవన్, మల్లేష్, సాయిలు, చాంద్ పాషాతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి పీఏసీఎస్ చైర్మన్‌గా నాగం గంగారం ఖరారు....

నేడు ప్రమాణస్వీకారం



**ఎల్లారెడ్డి, అక్టోబర్ 5:** ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా దేవునిపల్లి గ్రామానికి చెందిన నాగం గంగారం, మాత్తమల్ సోసైటీ చైర్మన్ గా బి.జైపాల్ రెడ్డిని నియమిస్తూ ఉన్నతధికారులు సోమవారం ఆదేశాలు జారీ చేశారు. నాగం గంగారం సాధారణ రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి, వ్యవసాయ నేపథ్యం కలిగిన వారని ఆయన ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగం గోపికృష్ణ తండ్రి కావడం గమనార్హం. ఈ సందర్భంగా నాగం గంగారం మాట్లాడుతూ....రైతుల సంక్షేమం కోసం, సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేడు ఉదయం ఎల్లారెడ్డి సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం ఉంటుందని సొసైటీ సీఈఓ విశ్వనాథ్ తెలిపారు.దింతో నాగం గంగారాం బాధ్యతలు చేపట్టానున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



ఎమ్మెల్యే మదన్ మోహన్ సమక్షంలో పార్టీలో చేరిక

**గాంధారి, అక్టోబరు 05(ప్రజాజ్యోతి )** ఎమ్మెల్యే మదన్ మోహన్ నాయకత్వంలో గాంధారి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్‌లో చేరిన వారిలో గాంధారి మండల మాజీ వీడీసీ అధ్యక్షుడు నాగులూర్ మల్లేష్, వార్డు సభ్యుడు, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు జింగూరి సురేష్, వార్డు సభ్యుడు గంగి రవి, బెల్లాయి అశోక్, చేద్మల్ సాయిలు, బాలరాజుగారి శ్రీకాంత్, పెద్దబూరి రాములు తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్ , ఏఎంసీ చైర్మన్ పరమేష్ , గాంధారి పీఏసీఎస్ చైర్మన్ పెద్ద బురి సాయికుమార్ , మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్ , ఉపసర్పంచ్ భాస్కర్ గౌడ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో మూడు దరఖాస్తులు

**గాంధారి, అక్టోబరు 05(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ రేణుక చౌహన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి మూడు దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత

**అదనపు కలెక్టర్ భుజంగరావు**





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణితో పాటు, రాష్ట్ర స్థాయిలో నిర్వహించే సీ.ఎం ప్రజావాణి కార్యక్రమాల ద్వారా వచ్చిన అర్జీల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అధికారులకు సూచించారు. వెంటదివెంట అర్జీలను పరిష్కరిస్తూ, వివరాలను ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 107 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ భుజంగరావు తో పాటు డీఆర్ఓ గీత, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీఆర్డీఓ సాయన్న, డీపీఓ శ్రీనివాస్ రావు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులను ఆదేశించారు.

**ఆర్.టీ.ఐ చట్టంపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు**

కాగా, సమాచార హక్కు చట్టం వారోత్సవాలను పురస్కరించుకుని ప్రజలకు అవగాహన పెంపొందించేందుకు జిల్లా, డివిజన్, మండల స్థాయిలలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ భుజంగరావు అధికారులకు సూచించారు. ప్రజావాణి అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకు ఆర్టీఐ వారోత్సవాలను అన్ని స్థాయిలలో నిర్వహిస్తూ, సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా బర్డ్ వాచింగ్ ఫుట్ పెట్రోలింగ్






**ఇందల్వాయి, ప్రజా జ్యోతి అక్టోబర్ 5**, ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నాపల్లి వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ. ఇందల్వాయి రేంజ్ ఆధ్వర్యంలో ఈరోజు అటవీ శాఖ సిబ్బందితో కలిసి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్నాపల్లి వాటర్‌ఫాల్ వద్ద బర్డ్ వాచింగ్ కార్యక్రమం నిర్వహించి, అక్కడ కనిపించిన వివిధ రకాల పక్షులను పరిశీలించారు. పక్షులు ఇతర వన్యప్రాణుల సంరక్షణ, వాటి సహజ ఆవాసాల పరిరక్షణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం నల్లవెల్లి బీట్, కంపార్ట్‌మెంట్ నంబర్ 438లో అటవీ శాఖ సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణ, అక్రమ కార్యకలాపాల నివారణ, అటవీ రక్షణ చర్యలను పరిశీలించారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు మరియు అటవీ శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఎఫ్ ఆర్ ఓ రవి మోహన్ బట్ అన్నారు ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రాకేష్ సెక్షన్ ఆఫీసర్ సురేందర్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# ముంబయిలో తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఘన సన్మానశీ



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఫోటో జర్నలిస్టుగా పిట్ల రాము అందించిన సేవలను తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ప్రత్యేకంగా గుర్తించింది. ఉద్యమం సాగిన కీలక దశల్లో ప్రత్యక్షంగా పాల్గొంటూ, ఉద్యమకారుల పోరాటాలను తన కెమెరా ద్వారా చిత్రీకరించి ప్రజల ముందుకు తీసుకెళ్లిన పిట్ల రామును కమిటీ సభ్యులు ఆదివారం ముంబయిలో ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఎన్నో కీలక ఘట్టాలకు పిట్ల రాము తన కెమెరాతో సాక్షిగా నిలిచారు. ఉద్యమకారుల నిరసనలు, సభలు, ఆందోళనలు, ప్రజా ఉద్యమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కవర్ చేస్తూ, తెలంగాణ ఆకాంక్షను ఫోటోల రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఉద్యమ చరిత్రలోని అనేక మైలురాళ్లను తన ఛాయాచిత్రాల ద్వారా భద్రపరిచిన ఫోటో జర్నలిస్టుగా ఆయన సేవలను కమిటీ గుర్తించింది.తెలంగాణ ఉద్యమంలో ప్రత్యక్షంగా పోరాడిన వారితో పాటు, ఉద్యమాన్ని తమ వృత్తి ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లిన జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టుల సేవలను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ క్రమంలో పిట్ల రామును సన్మానించడం ఉద్యమంలో ఆయన చేసిన కృషికి లభించిన గుర్తింపుగా పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడమే కమిటీ లక్ష్యమని సభ్యులు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ విప్ అడ్డంకి దయాకర్, ప్రొఫెసర్ కోదండరామ్, కమిటీ సభ్యులు తదితరులతో కూడిన ఉన్నతస్థాయి బృందం ముంబయిలో పర్యటించింది.ఈ సందర్భంగా పిట్ల రామును శాలువాతో సత్కరించి, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి ఆయన అందించిన ఫోటో జర్నలిజం సేవలను అభినందించారు. ఆయన స్వగ్రామం ఏర్గట్ల గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఉద్యమ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించడంలో ఇలాంటి ఫోటో జర్నలిస్టుల కృషి విలువైనదని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.






**రెంజల్, అక్టోబర్ 05(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలనికి సంబంధించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఇద్దరు ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, తహెర్ లను దూపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో దూపల్లి గెజిటెడ్ హెడ్మాస్టర్ మాధవరెడ్డి పి ఆర్ టీ యూ మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్,కరీమ్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్‌లో ఎండిపోయిన వరి పంటను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు.



**కోటగిరి, అక్టోబర్ 5, ప్రజా జ్యోతి.** బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలంలోని పలు గ్రామాల్లో వర్ని మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో సుమారుగా 200 ఎకరాల్లో వరి పంట ఎండిపోవడంతో, బీఆర్ఎస్ నాయకులు, నియోజకవర్గ నాయకులు మోరిల్ శ్రీనివాసరావు పంట పొలాలను పరిశీలించారు.పంట నష్టంతో ఆందోళనలో ఉన్న రైతులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. రైతులకు జరిగిన నష్టాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు.రైతుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంజి రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు



**లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేత**

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గుమ్మిర్యాల్ గ్రామానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. గ్రామ సర్పంచ్ జామున సంజీవ్ యాదవ్, ఉప సర్పంచ్ జైడి కిషోర్‌లు లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జామున సంజీవ్ యాదవ్ మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి చొరవతో గ్రామంలోని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందుతున్నాయని తెలిపారు. పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత ఇల్లు నిర్మించుకునే అవకాశం లభిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, కారోబార్ మారుతి, వార్డు సభ్యులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించిన డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి





**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని ముషీర్ నగర్, సర్పంచ్ తండాలో ఇటీవల మరణించిన కుటుంబాలను నిజామాబాద్ రూరల్ ఆర్. భూపతి రెడ్డి గారి ఆదేశాల మేరకు, ముషీర్ నగర్ మాజీ సర్పంచ్ పెనుగొండ నర్సవ్వ సర్పంచ్ తండా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రామ్ చందర్ నాయక్ గారి అన్నగారు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని, ఈరోజు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

**ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి బాధలో తాము అండగా ఉంటామని భరోసా కల్పించారు.**

ఈ పరామర్శ కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్, సర్పంచ్ తండా సర్పంచ్ మలావత్ శోభ జీవన్ నాయక్, యువ నాయకులు కిషోర్ గౌడ్, గడ్డమీద తండా సర్పంచ్ కేతావత్ రామ్ సింగ్, గోప్య తండా సర్పంచ్ మంజుల సంతోష్ , కొండాపూర్ సర్పంచ్ నీరెటి మానస శ్రీధర్, ముషీర్ నగర్ సర్పంచ్ లస్కర్, తుంపల్లి సర్పంచ్ రాజేందర్ గడ్కోల్ సర్పంచ్ లతా శంకర్, వర్జన్ తండా సర్పంచ్ మోజీరామ్, గోప్యనాయక్ తండా సర్పంచ్ రవి,మెట్టుమర్రి తండా సర్పంచ్ కేతావత్ తిరుపతి, గడ్కోల్ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, ముషీర్ నగర్ ఉపసర్పంచ్ ధోని మోహన్, జిల్లా బంజారా నాయకులు మలావత్ సంతోష్ నాయక్, మాజీ ఎంపీటీసీ బట్టు నౌశిలాల్, మాజీ సర్పంచ్ బాల్ సింగ్, మాజీ ఎంపీటీసీ భూక్యా ఎంపీటీసీ రాంసింగ్ యువ నాయకులు అఖిల్, కొండాపూర్, ముషీర్ నగర్, తుంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చన్న, హరీష్ గౌడ్, మోహన్ నాయక్, హేమంత్ తల్లూరి, మాజీ సర్పంచ్ బుస దేవరాజ్, తెడ్ల లక్ష్మణ , వినోద్ , శ్రీను, రహీం, చంద్ర గౌడ్, జెసిబి వినోద్ , ఎల్లయ్య, యువ నాయకుడు జయరాం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ జి టి జిల్లా ఉపాధ్యాయునిగా ఎన్నికైన వడ్డే వీరేశం గారికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



**కోటగిరి ,అక్టోబర్ 5, ప్రజా జ్యోతి.** ఎగ్జిట్ జిల్లా ఉపాధ్యాయునిగా ఎన్నికైనందుకు వడ్డే వీరేశం టీచర్ గుర్తులో ఉండి అనేక సేవలు చేశాడని పిల్లలను కూడా సరిదిద్దడంలో ఆయన కీలకపాత్ర ఎంతో పోషించాడని గ్రామస్తులందరూ నా అభినందించారు కోటగిరిలో కోట గల్లీలో ప్రైమరీ స్కూల్లో 15 సంవత్సరాలు పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకొని అనంతరం రాయకూరు స్కూల్లో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నాడు అక్కడ కూడా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళుతూ పాఠశాలను క్రమశిక్షణలో పెడుతూ విద్యార్థులకు కూడా అన్నివేళలా ఏ విధంగా ఎలా నడుచుకోవాలో ఇది విధానాలను బోధిస్తూ విద్యార్థులకు పలు సూచనలు కూడా అందజేస్తున్నారు ఈ సమాచారాన్ని రాయకూరు గ్రామస్తులు కూడా తెలిపారు జిల్లా ఉపాధ్యాయునిగా ఎన్నికైనందుకు రాయపూర్ గ్రామస్తులు కూడా ధన్యవాదాలు తెలిపారు. ఒక టీచర్ వ్యక్తిలో ఉండి కూడా ఇలా చేయడం కొందరి వలన సాధ్యమవుతుందని అందరి వల్ల కాదని ఎంతో మందిని సర్దిద్ది విద్యార్థులకు ఒక క్రమశిక్షణ తో పాటు పలు రకాల అంశాలను బోధించేవాడు ఈయన శిష్యులు కూడా చాలామంది వారు చదువుతోపాటు కొంతమంది ఉన్నత స్థాయిలో ఉన్నారని గ్రామస్తులు తెలియజేశారు గ్రామంలో ఆయనకు ఒక మంచి గుర్తింపు ఉందని ఆ గుర్తింపు అలాగే కొనసాగుతుందని వారన్నారు.

# ప్రహరీ గోడ నిర్మించాలి పిడిఎస్యు వినతి



ఇందల్వాయి మండలం తీర్మాన్పల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల, ఇందల్వాయి కేజీబీవీ పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు గారికి ప్రజావాణిలో పిడిఎస్యు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. అనిల్, ఇందల్వాయి,డిచ్‌పల్లి మండల కార్యదర్శి ఎం. మున్న కుమార్ మాట్లాడుతూ.. తీర్మాన్పల్లి జడ్.పి.హెచ్.ఎస్ , ఇందల్వాయి కేజీ బీ వీ పాఠశాలలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పాఠశాల ఆవరణకు సరైన రక్షణ లేకుండా పోయిందన్నారు. బయటి వ్యక్తులు, పశువులు పాఠశాల ఆవరణలోకి ప్రవేశించే అవకాశం ఉందని, దీనివల్ల విద్యార్థుల భద్రతకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా కేజీబీవీ లో బాలికలు నివసిస్తూ విద్యను అభ్యసిస్తున్నందున వారి భద్రత కోసం ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరమని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కావున తీర్మాన్పల్లి జడ్పీహెచ్ఎస్ ఇందల్వాయి కేజీబీవీ పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేసి, వెంటనే నిర్మాణ పనులు చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని పిడిఎస్యు నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి అల్గోట్ సృజన్, జిల్లా నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# 22-ఏ నిషేధిత భూ సమస్యలపై సత్వరమే స్పందించాలి





**అర్హులైన వారికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలిలి**
**రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదు**
**వారం రోజుల్లోపు అన్ని దరఖాస్తులను పరిష్కరించాలి**
**రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ సలహాదారు, రూరల్ ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష**

**నిజామాబాద్, ప్రజా జ్యోతి అక్టోబర్ 05 :** 22-ఏ నిషేధిత భూములకు సంబంధించి ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, అర్జీలపై సత్వరమే స్పందించాలని ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి సూచించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి సోమవారం సాయంత్రం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెవెన్యూ అధికారులు, అన్ని మండలాల తహసిల్దార్లతో రెవెన్యూ సంబంధిత అంశాలపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా 22-ఏ నిషేధిత భూములకు సంబంధించి దరఖాస్తుదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకూడదని అన్నారు. భూభారతి చట్టం మార్గదర్శకాలను పాటిస్తూ, రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ అర్జీలను వెంటదివెంట పరిష్కరించాలని హితవు పలికారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులు ఇబ్బందులు పడకూడదని, అర్హులకు పూర్తి న్యాయం జరిగేలా అధికారులు చొరవ చూపాలన్నారు. అన్ని దరఖాస్తులను వారం పది రోజుల్లోపు పరిష్కరించాలని స్పష్టమైన గడువు విధించారు. ఇదే తరహాలో భూభారతి, సాదాబైనామా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం విషయంలోనూ జాప్యానికి తావులేకుండా చూడాలన్నారు. దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటించాలని, ప్రాధాన్యత క్రమంలో దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ చెరువుల శిఖం భూముల కబ్జాలను ఉపేక్షించకూడదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. అవసరమైన చోట పకడ్బందీగా సర్వే నిర్వహించి, హద్దులను నిర్ధారిస్తూ ప్రభుత్వ భూములు, శిఖం భూములను పరిరక్షించాలని సూచించారు. రెవెన్యూ, అటవీ భూవివాదాల పరిష్కారానికి త్వరలోనే జాయింట్ సర్వే జరిపిస్తామని అన్నారు. కాగా, ఇసుక రవాణా నిబంధనలకు అనుగుణంగా జరిగేలా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ సాయంత్రం 5.00 గంటల తరువాత ఇసుక రవాణా చేస్తూ వాహనాలు తిరుగకూడదని స్పష్టం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యం సేకరణ కోసం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం రవాణాకు వాహనాల కొరత ఏర్పడకుండా చూసుకోవాలన్నారు. కాగా, డబుల్ బెడ్రూమ్ ఇళ్ళ కేటాయింపులో పారిశుధ్య కార్మికులకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఇప్పటికే నిజామాబాద్, బోధన్ పట్టణాలలో వారికి రెండు పడక గదుల ఇళ్ళను కేటాయించడం జరిగిందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, డీ.ఆర్.ఓ గీత, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, విజయకుమారి, అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

**ఉపాధ్యాయ దినోత్సవంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి పిలుపు**
**పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి**
**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**




**నిజామాబాద్, ప్రజా జ్యోతి అక్టోబర్ 05 :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సమాజ ప్రగతిలో గురువుల పాత్ర ఎంతో కీలకమైనందున అంకిత భావంతో విధులు నిర్వర్తిస్తూ ఉపాధ్యాయ వృత్తి గౌరవాన్ని మరింతగా ఇనుమడింపజేయాలని హితవు పలికారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేయగా, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి గురుపూజోత్సవానికి శ్రీకారం చుట్టిన అనంతరం, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ముఖ్య అతిథుల చేతుల మీదుగా శాలువాలు, జ్ఞాపికలను బహూకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలతో పోలిస్తే, ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులు ఎంతో మెరుగైన బోధనా సామర్థ్యం, నైపుణ్యాలు కలిగి ఉన్నారని అన్నారు. వారి సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ ప్రభుత్వ బడులలో చదివే పేద కుటుంబాల పిల్లలకు కూడా నాణ్యమైన విద్యను అందించాలనే సదాశయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోట్లాది రూపాయలను వెచ్చిస్తూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా తెలంగాణా విద్యార్థులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వేల కోట్ల రూపాయలను వెచ్చిస్తూ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళు, తెలంగాణ మోడల్ స్కూల్స్ లను ఏర్పాటు చేస్తున్నారని గుర్తు చేశారు. నాణ్యమైన భోజనం, ఏకరూప దుస్తులు, ఇతర అన్ని వసతులు కల్పిస్తోందని అన్నారు. ఒక్క నిజామాబాద్ జిల్లాలోనే ప్రభుత్వ బడులలో మరుగుదొడ్లు, మూత్రశాలల కోసం రూ.21 కోట్ల నిధులను వెచ్చించామని అన్నారు. ఇంకనూ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎన్ని నిధులు అవసరం ఉన్నా, వాటిని వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సైతం విద్యార్థులలో మెరుగైన విద్య, విజ్ఞానాన్ని పెంపొందిస్తూ సమాజ ప్రగతికి దోహదపడాలని కోరారు. ప్రభుత్వ బడుల పట్ల విద్యార్థుల్లో, వారి తల్లిదండ్రులలో నమ్మకాన్ని కలిగించాలన్నారు. విద్యా రంగంలో నిజామాబాద్ జిల్లాను అగ్రభాగాన నిలిపేందుకు అంకిత భావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి మాట్లాడుతూ, మునుపెన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్లో పెద్దపీట వేస్తూ, వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందని అన్నారు. ఉపాధ్యాయుల నియామకాలు, బదిలీలు, పదోన్నతులు, మౌలిక వసతుల పెంపు, కొత్త డైట్ మెనూ అమలు, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు వంటి చర్యల ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు ఎంతో మెరుగయ్యాయని అన్నారు. దీనిని గుర్తించిన అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడులలలో చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారని, అన్ని పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల సంఖ్య ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందన్నారు. అయితే ఇంకనూ మరింత మెరుగైన విద్యా బోధన జరుగాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ గురుతర బాధ్యతను ఉపాధ్యాయులు గుర్తెరిగి నాణ్యమైన విద్యను బోధించాలని కోరారు. తరగతి గదిలోనే భావిభారత పౌరులు రూపొందుతారని, విద్యార్థులకు ఆయా సబ్జెక్టులతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, ధ్యానం, యోగా, పెద్దలను గౌరవించడం వంటి అంశాలను కూడా నేర్పించాలని కల్పించాలని సూచించారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, సులభంగా విద్యార్థులు ఆకళింపు చేసుకునే రీతిలో ఆధునిక పద్ధతుల్లో బోధన చేయాలని హితవు పలికారు. ఈ దిశగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎఫ్.ఎల్.ఎన్ విధానంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు తప్పనిసరిగా తగిన గుర్తింపు లభిస్తుందని, అదే సమయంలో విధుల పట్ల అలసత్వ ధోరణిని ప్రదర్శించే వారిపై చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. హక్కులను కోరుకోవడంలో తప్పు లేదని, అదే సమయంలో బాధ్యతలను సైతం గుర్తెరిగి సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. సమాజానికి ఉత్తమ పౌరులను అందించాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నందున బోధన విధులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని సూచించారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, విద్యాబుద్ధులు, వినయ విధేయతలు నేర్పించి జీవితంలో నిలదొక్కుకునేలా చేసేది ఉపాధ్యాయులేనని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా సర్కారీ బడులలో చదువుకుంటున్న బాలబాలికల బంగారు భవిష్యత్తుకు చక్కటి బాటలు వేసి ఆదర్శప్రాయులుగా నిలువాలని ఉపాధ్యాయులకు మార్గనిర్దేశం చేశారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా సరికొత్త పద్ధతుల్లో విద్యను బోధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో అలరింపజేసిన బాలికలకు జ్ఞాపికలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర గీత కార్మిక పారిశ్రామిక సంఘం చైర్మన్ శేఖర్ గౌడ్, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, డీ.ఐ.ఈ.ఓ రవికుమార్, డీ.సీ.ఈ.బీ సెక్రెటరీ సీతయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తాళ్లరాంపూర్‌లో సామాజిక బహిష్కరణపై ఆర్మూర్‌లో భారీ ధర్నా

**వీడీసీల పేరుతో పెత్తనం ఆపాలి.. రాజ్యాంగ విరుద్ధ గ్రామ అభివృద్ధి కమిటీలను రద్దు చేయాలి**
**బీసీ--ఎస్సీ--ఎస్టీ జేఏసీ**






**ప్రజాజ్యోతి,ఆర్మూర్ ప్రతినిధి:** ఏర్గట్ల మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో గౌడ గీత కార్మికులు, దళిత కుటుంబాలపై గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల పెత్తనం, సామాజిక బహిష్కరణకు నిరసనగా సోమవారం ఆర్మూర్ పట్టణ కేంద్రంలో బీసీ--ఎస్సీ--ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ, గౌడ కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ--ఎస్సీ--ఎస్టీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కండెల సుమన్ మాట్లాడుతూ తాళ్లరాంపూర్ గ్రామంలో 39 మంది గీత కార్మికులు, 11 దళిత కుటుంబాలను సామాజికంగా బహిష్కరించినట్లు ఆరోపించారు. ఈ సమస్యపై సెప్టెంబర్ 28న జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేయగా, వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు జేఏసీ, గౌడ సంఘాలు, ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టినట్లు తెలిపారు. వీడీసీల పేరుతో అగ్రకుల పెత్తందారులు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలపై ఆధిపత్యం చెలాయిస్తున్నారన్న ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాళ్లరాంపూర్ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి స్పందించి బాధితులకు అండగా నిలవాలని జేఏసీ నాయకులు కోరారు. అనంతరం ఆర్మూర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి విజ్ఞాపన పత్రం సమర్పించారు. బాధితులకు వెంటనే న్యాయం చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. జేఏసీ, డీఎస్పీ, గౌడ సంఘాల ప్రతినిధులతో పాటు వేలాది మందితో భారీ నిరసన చేపడతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు రామా గౌడ్, రాష్ట్ర నాయకులు ప్రేమ్, మహిపాల్, జిల్లా నాయకులు మెడ గంగారం, సుదర్శన్, మురళి, ఉమేష్, మహేష్, భూమేష్, మహిపాల్, మొకుదెబ్బ జాతీయ నాయకుడు నర్సా గౌడ్, గౌడ సంఘాల ప్రతినిధులు, సీపీఐ, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎస్సీ--ఎస్టీ కమిషన్‌ను తక్షణమే పునర్నియమించాలి



**బాధితులకు న్యాయం అందించే వ్యవస్థ నిరంతరాయంగా కొనసాగాలి**
**నేషనల్ ఎస్ సి, ఎస్ టి ప్రెవెన్షన్ ఫోర్స్ నాయకులు దిబ్బ సుదర్శన్**

**ప్రజాజ్యోతి,బాల్కొండ ప్రతినిది:** రాష్ట్ర ఎస్సీ--ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో కమిషన్‌ను తక్షణమే కొత్తగా నియమించాలని లేదా ప్రస్తుత కమిషన్‌ను పునర్నిర్మించాలని నేషనల్ అట్రాసిటీస్ ప్రివెన్షన్ ఫోర్స్ నాయకుడు దిబ్బ సుదర్శన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలు దాడులు, సామాజిక బహిష్కరణలు, భూ వివాదాలు, అత్యాచారాలు, హత్యలు, ఇతర వేధింపులకు గురవుతున్న సందర్భాల్లో వారి సమస్యలను అధికారికంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎస్సీ--ఎస్టీ కమిషన్ కీలక వేదికగా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. కమిషన్ పదవీకాలం ముగిసిన అనంతరం కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడి కార్యాలయం మూతపడే పరిస్థితి తలెత్తితే, బాధిత వర్గాలు తమ సమస్యలను ఫిర్యాదు చేసి పరిష్కారం కోరే ముఖ్యమైన వ్యవస్థను కోల్పోయే అవకాశం ఉందన్నారు. అందువల్ల కమిషన్ కార్యకలాపాలు ఎలాంటి విరామం లేకుండా కొనసాగేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రక్షణ, న్యాయం కోసం కమిషన్‌ను ఆలస్యం చేయకుండా పునర్నియమించాలని, అవసరమైన అన్ని చర్యలు వెంటనే చేపట్టాలని దిబ్బ సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో దిబ్బ దేవదాస్, గంగాధర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రారంభం



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం కేంద్రంలోని గల పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించారు. విద్యార్థుల ఆరోగ్యం,పోషకాహారం, విద్యాభ్యాసంపై ఏకాగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి ఆరోగ్యం, పోషకాహారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చి కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనం అందుబాటులో ఉండటం వల్ల విద్యార్థులు భోజనం కోసం బయటకు వెళ్లాల్సిన అవసరం లేకుండా కళాశాలలోనే పోషకాహారాన్ని తీసుకుని, తదుపరి తరగతులకు సమయానికి హాజరయ్యే అవకాశం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించి విద్యలో రాణించగలరని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న ఇటువంటి సంక్షేమ పథకాలు విద్యార్థుల విద్యాభ్యాసానికి ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ఒక మంచి సహాయక కార్యక్రమమని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించే భోజనం శుభ్రత, నాణ్యత, పోషక విలువలు కలిగి ఉండేలా సంబంధిత సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. భోజనం తయారీ ప్రదేశం, వంట సామగ్రి, పరిసరాల పరిశుభ్రతతో పాటు విద్యార్థులకు భోజనం వడ్డించే సమయంలో కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాలలోనే మధ్యాహ్న భోజనం అందడం వల్ల సమయం ఆదా కావడంతో పాటు, చదువుపై మరింత ఏకాగ్రత పెట్టేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు.
ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి,విద్యాశాఖకు విద్యార్థులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గడ్డం రాజేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, ఇంటర్మీడియట్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ గా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ నగర 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ గా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోసీఐల బదిలీ లో భాగంగా నార్త్ రూరల్ సర్కిల్ సీఐ గా ఉన్న బుక శ్రీనివాస్ వన్ టౌన్ఎస్ హెచ్ ఓ గా నియమితులు అయ్యారు. ఇక్కడ ఎస్ హెచ్ ఓ గా పని చేసిన రఘుపతి ని మల్టీ జోన్ఐజి కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. 1వ టౌన్ ఎస్ హెచ్ ఓ గాబాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ కు స్టేషన్ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. నిజామాబాద్ సబ్డివిజన్ లో పనిచేసిన అనుభవం తో నగరంలోని స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకుతొలి ప్రాధాన్యత ఇస్తానన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు వీడనాడాలి

ఇచ్చిన హామీలు అమలు చేయాలి.

**సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**





**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** ప్రజా వ్యతిరేక విధానాలు వీడనాడి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల పట్ల నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు. నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి, ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడంలో నరేంద్ర మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు పోటీ పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ చేయూత పెన్షన్లు అందజేయాలన్నారు. ముఖ్యంగా బీడీ కార్మికులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలందరికీ చేయూత పెన్షన్లు ఇవ్వాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ , నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించి?ప్రజలకు ఉపశమనం కలిగించాలన్నారు. రైతులకు విద్యుత్ కోతలు, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రైతులందరికీ రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను సక్రమంగా, సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, డివిజన్ కార్యదర్శులు ఎం.వెంకన్న, డి.రాజేశ్వర్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా నాయకులు కే.గంగాధర్, బి.మల్లేష్, డి.కిషన్, ప్రజా సంఘాల నాయకులు కే.సంధ్యారాణి, కే.గణేష్, అనిల్, సాయిబాబా, సాయరెడ్డి, లింగం, ఒడ్డెన్న, నసీర్, మున్నా, చరణ్, సృజన్, రమేష్, మానస, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్ రెడ్డి ఎంపిక



**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాలడ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.ప్రధానోపాధ్యాయులు గారు విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఉపాధ్యాయులు తెలిపారు. వారి మార్గదర్శకత్వంలో పాఠశాల మరింత అభివృద్ధి సాధిస్తోందని పేర్కొన్నారు."ప్రధానోపాధ్యాయులు లభించిన ఈ గౌరవం వారి వ్యక్తిగత విజయమే కాకుండా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సిబ్బంది అందరి సమిష్టి విజయమని" ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.విద్యార్థులు మాట్లాడుతూ, తమ ప్రధానోపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం తమకు ఎంతో గర్వంగా ఉందని, ఆయన చూపిస్తున్న మార్గదర్శకత్వం తమకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,వారి సేవలు మరింత విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

## సిరికొండ ప్రజావాణి కి 7 ఫిర్యాదులు




**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండల కేంద్రంలో ని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 7 ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో మహమ్మద్ రఫీ అహ్మద్ తెలిపారు. రెవెన్యూ శాఖకు 4 ఫిర్యాదులు, పంచాయతీరాజ్ శాఖకు మూడు ఫిర్యాదులు అందినట్లు పేర్కొన్నారు ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

## చెక్కిచెరువు వద్ద బతుకమ్మ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డికి వినతిపత్రం. ఇచ్చిన గుమ్మల అశోక్ రెడ్డి..



**ప్రజా జ్యోతి బోధన్. అక్టోబర్ 5..** బోధన్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర బతుకమ్మ పండుగ ఈనెల 11.న బతుకమ్మ పండుగ సందర్భంగా బోధన్ పట్టణంలోనీ చిట్టి చెరువు వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని బోధన్ స్థానిక 15.వ వార్డ్ కౌన్సిలర్ గుమ్మల అశోక్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు చెక్కిచెరువు వద్ద బతుకమ్మ పండుగ సందర్భంగా లైటింగ్ మరియు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఈ పండగ తెలంగాణ ఆడపడుచులకు ప్రత్యేకమైన పండగ ఈ పండగ సందర్భంగా చెరువు దగ్గర గజా ఈ తగలను ఏర్పాటు చేయాలని అక్కడ పరిసరాలను పూర్తిగా శుభ్రం చేయించాలని గుమ్మల అశోక్ రెడ్డి అన్నారు బోధన్ పట్టణంలోని వార్డు కౌన్సిలర్ లు. అంకుదాము గుమ్మల అశోక్ రెడ్డి కౌన్సిలర్ దివ్య సంతోష్ కౌన్సిలర్ హాజర్ కౌన్సిలర్ మున్నా వీరందరూ కలిసి మునిసిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ కి ఫ్లోర్ లీడర్ శరత్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు

## భీంగల్ లో కలకలం

**పోలీస్ స్టేషన్‌లో వ్యక్తి ఆత్మహత్యాయత్నం**

**పోలీసుల తప్పేమీ లేదని పోలీస్ కమిషనర్ వెల్లడి**



**ప్రజాజ్యోతి, భీంగల్** భీంగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సోమవారం ఉదయం ఓ వ్యక్తి ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది, స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులు మంటలను ఆర్పి బాధితుడిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసుల ప్రకారం.. భీంగల్‌కు చెందిన పి. సుధాకర్ పాత బస్టాండ్ ప్రాంతంలో టీ స్టాల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని దుకాణానికి ఎదురుగా ఉన్న కిరాణా దుకాణంలో సిగరెట్లు కొనుగోలు చేయడం లేదనే విషయమై సుధాకర్‌పై ఇద్దరు రిపోర్టర్ల ద్వారా బెదిరింపులు వచ్చినట్లు ప్రాథమిక సమాచారంలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.అదేవిధంగా రాత్రి వేళల్లో దుకాణం నిర్వహిస్తున్నందుకు విధుల్లో భాగంగా పోలీసులు సుధాకర్‌పై చిన్నపాటి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. రిపోర్టర్ల ద్వారా జరిగిన బెదిరింపు విషయాన్ని మనసులో పెట్టుకున్న సుధాకర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఆవరణలో తనపై తానే పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో పోలీసు వ్యవస్థకు గానీ, సుధాకర్‌కు గానీ ప్రత్యక్ష సంబంధం లేదని పోలీస్ కమిషనర్ స్పష్టం చేసినట్లు పోలీస్ పీఆర్ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఘటనపై పూర్తి వివరాలను సంబంధిత అధికారులు పరిశీలిస్తున్నారు.

## అంగరంగ వైభావంగా అల్ఫోర్స్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించు కొని బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఆధ్వర్యం లో ఘనంగా జరుపుకు న్నారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు,పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాన్ని నిర్వహించ డంతో పాటు, మహిళల్లో ఐక్యత, సాంస్కృతిక చైతన్యం పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియచేశారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి ప్రతీక అనిప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుందాం.. బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుందామ న్నారు.ఈ కార్యక్రమం లో నిజామాబాద్ ఇంచార్జ్ వాసుదేవ రెడ్డి, ప్రిన్సిపాల్స్ విట్టల్, అమరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి



**3లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి**

**సిరికొండ, ప్రజా జ్యోతి**నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.డిచ్ పల్లి మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన లిబర్కుంట రాజు భాయ్‌లిఅనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.3లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో రూ.3 లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలసని శ్రీనివాస్ స్థానిక గ్రామస్తుల నేతృత్వంలో బాధితులకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా పోతన కర్ లక్ష్మి నారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ గా పోతన కర్ లక్ష్మీనారాయణ ఎన్నికయ్యారు. సోమవారం రెడ్క్రాస్ బిల్డింగ్ లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీఎన్నికల అధికారి, డీసీవో శ్రీనివాస్ ఆధ్వర్యం లో కొత్త కార్యవర్గం ను ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్గా డాక్టర్ శీను నాయక్, కోశాధికారిగా కెంపుల నాగరాజు, రాష్ట్రకౌన్సిల్ సభ్యులు గా జెస్సు అనిల్ కుమార్ లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. ఆదివారంరెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు జరిగిన విషయం తెలిసిందే.15 మందిసభ్యుల మెజారిటీ ఓట్లు ద్వారా ఎంపిక కాగా వారిలో మెజారిటీ సభ్యుల ఆమోదం మేరకుకొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సొసైటి నూతన ఎన్నికైన సభ్యుల చేతఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దికొండ యాదగిరి, మల్లెపూల జగన్మోహన్ గౌడ్, బుస్సా ఆంజనేయులు, నరాలసుధాకర్, కొండ సత్య ప్రసాద్, కరిపె రవిందర్, యెండల సుధాకర్, చౌహన్ బాలజీ, పద్మసుభాష్, అబ్బాపూర్ రవీందర్, బి రంజిత్ లు ఉన్నారు.

## కమలాపురం పాఠశాలలో అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలి

**కలెక్టర్ కు పీడీఎస్ యూ వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** డిచ్ పల్లి మండలంలోని కమలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలను వెలికితీసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్ యూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ భుజంగ రావుకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. అనిల్, డిచ్ పల్లి మండల కార్యదర్శి మున్న కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారంతో ముడిపడి ఉన్న మధ్యాహ్న భోజన పథకంలో బియ్యం వినియోగం, విద్యార్థుల సంఖ్య, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై అనుమానాలు ఉన్నాయని తెలిపారు. అధికారులు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, ప్రభుత్వ బియ్యం, నిధులు లేదా ఇతర వనరుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నష్టాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి ఆల్గోట్ సృజన్, జిల్లా నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ప్రజావాణికి 43 ఫిర్యాదులు




**నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :** పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 43 ఫిర్యాదులు వచ్చాయి. సోమవారం పోలీసు కమిషనర్ సాయిచైతన్య ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరిం చుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని సీపీ తెలిపారు.

## కృత్రిమ అవయవాల పనితీరును స్వయంగా పరిశీలించిన మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి .

**ఫోటో రైట్ అప్ పోచారం భాస్కర్ రెడ్డి కృత్రిమ అవయవాల పనితీరును స్వయంగా పరిశీలించినఫోటో.**



**బాన్సువాడ అర్బన్ ,అక్టోబర్ 5, ఆంధ్రప్రభ.** వికలాంగుల జీవితాల్లో కొత్త ఆశలు నింపే లక్ష్యంతో గత కొన్ని రోజుల క్రితం బాన్సువాడ పట్టణానికి చెందిన యాదగిరి, కరణ్, మహమ్మద్‌లకు అందించిన కృత్రిమ అవయవాలు ఎలా పనిచేస్తున్నాయో స్వయంగా తెలుసుకునేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కృత్రిమ అవయవాల పనితీరును స్వయంగా పరిశీలించి, వాటిని వినియోగించడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్‌లో కూడా అవసరమైన సహకారం అందిస్తానని వారికి భరోసా కల్పించారు.భాస్కర్ రెడ్డి తమ ఇంటికి రావడంతో యాదగిరి, కరణ్, మహమ్మద్ కుటుంబ సభ్యులు ఆనందంతో స్వాగతం పలికారు. తమ జీవితాల్లో మళ్లీ ఆశను నింపి, కొత్త జీవితాన్ని అందించినందుకు భాస్కర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా సహాయక పరికరాలను పొందలేని వికలాంగ కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారికి అవసరమైన కృత్రిమ అవయవాలను అందిస్తున్న భాస్కర్ రెడ్డి గారి మానవతా దృక్పథాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# రెట్టింపు కామెడీతో 'హుషారు-2'

2018లో విడుదలై విజయవంతమైన 'హుషారు' చిత్రానికి సీక్వెల్ తెరకెక్కుతున్నది. సోమవారం 'హుషారు-2' సీక్వెల్‌ను అధికారికంగా ప్రకటించారు. రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంథోని, దినేష్‌తేజ్, శశిధర్ కోచర్లకోట తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీహర్ష దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ ఆసక్తినిరేకెత్తిస్తున్నది. నేటి ట్రెండ్‌కు తగినట్లుగా విభిన్న కథాంశంతో ఆద్యంతం కామెడీ ప్రధానంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని దర్శకుడు తెలిపారు. తొలిభాగానికి మించిన రెట్టింపు వినోదంతో ఈ సీక్వెల్‌ను ఉంటుందని, షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. ఈ ఏడాది చివరలో చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: సన్ని ఎం ఆర్, నిర్మాతలు: రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు, రచన-దర్శకత్వం: శ్రీహర్ష కొనుగంటి

# గ్రిప్పింగ్ హారర్ ఎలిమెంట్స్‌తో 418

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ మైత్రీమూవీమేకర్స్ నుంచి రానున్న ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ '418'. అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో చైత్ర ఆచార్, సూర్యరాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల, శశాంక్ పాటిల్ కీలకపాత్రధారులు. కీర్తన్ నాదగౌడ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం దసరా కానుకగా ఈ నెల 23న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్నది. హారర్ మిస్టరీతో ఈ సినిమా సంచలనం సృష్టించడం ఖాయమని, స్టన్నింగ్ విజువల్స్, చిల్లింగ్ పెర్ఫార్మెన్స్, హంటింగ్ స్కోర్, సూపర్ నేచురల్ థ్రిల్స్‌తో గ్రిప్పింగ్ హారర్ ఎక్స్‌పీరియన్స్‌ను ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: దినేష్ దివాకర్, సంగీతం: వెంకీ జీజీ, నిర్మాతలు: నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్.



## భయపెట్టే పోతిరెడ్డిపల్లి

పవన్, మౌనిక, సిరి ప్రధానపాత్రధారులుగా రూపొందుతున్న హారర్ థ్రిల్లర్ 'పోతిరెడ్డిపల్లి'. అశోక్ రొయ్య దర్శకత్వంలో జేరమ్ విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నటుడు బాబూమోహన్ క్లాప్ కొట్టగా, ప్రముఖ దర్శకుడు, కొరియోగ్రాఫర్ అమ్మ రాజశేఖర్ కెమెరా స్విచాన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వీఎన్ ఆదిత్య తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య, దర్శకుడు వి.సముద్ర, ఓయూ శంకర్ గుండేటి ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. ఆసక్తికరమైన హారర్ థ్రిల్లర్ కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నదని హీరో పవన్ తెలిపారు. ఇరుముడి సాయిస్వరూప్, సునీత మనోహర్, ఆనంద్ తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సంగీతం: ర్యాప్ రాక్ షకీల్, సమర్పణ: త్రిపుర మీడియా, ఆరాధ్య క్రియేషన్స్.



## 'కాకా' మూవీ.. కీలక పాత్రలో బాలీవుడ్ నటుడు



చిరంజీవి ప్రధాన పాత్రలో, దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న చిత్రం 'కాకా'. ఈ సినిమా 2027 జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చిరంజీవి 'కదిరి కాళిదాస్'గా కనిపించనున్నారు. అయితే తాజాగా మేకర్స్ ఈ సినిమా నుంచి ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు అధికారిక ప్రకటన విడుదల చేశారు. దర్శకుడు బాబీ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.'ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం ప్రముఖ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్‌ను 'కాకా' చిత్రబృందం ఎంపిక చేసింది. ఈ సినిమాలో ఆయన అత్యంత కీలకమైన పాత్రలో కనిపించనున్నారు' అని ఆయన పేర్కొన్నారు.



# అప్పులన్నీ తీరిస్తే అదే ఆనందం

ప్రస్తుతం వరుస విజయాలతో దూసుకుపోతున్నారు హీరో కిరణ్ అబ్బవరం. స్వీయ దర్శకత్వంలో ఆయన నటిస్తున్న తాజా చిత్రానికి 'రియాలిటీ' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం మచిలీపట్నంలో చిత్రీకరణ జరుగుతున్నది. సోమవారం టైటిల్‌ను ప్రకటిస్తూ గ్లింప్స్‌ని విడుదల చేశారు. ఇందులో హోటల్‌ను నడుపుకునే ఆనంద్ అనే వ్యక్తిగా కనిపించారు కిరణ్ అబ్బవరం. కుటుంబానికి ఉన్న అప్పులన్నీ తీర్చినరోజే తనకు నిజమైన ఆనందమని చెబుతుంటాడు. మధ్యతరగతి యువకుడి జీవితాన్ని ప్రతిబింబిస్తూ 'రియాలిటీ' టైటిల్‌కు తగినట్లుగా ఆయన పాత్ర సాగింది. డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. దేవికాభట్, శరత్‌కుమార్, సాయికుమార్, రోహిణి, అన్నపూర్ణమ్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో, రచన-దర్శకత్వం: కిరణ్ అబ్బవరం.

# సాధారణ టికెట్ రేట్లతోనే 'రణబాలి'

అగ్ర హీరో విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తున్న పీరియాడిక్ చిత్రం 'రణబాలి' ఈ నెల 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతున్నది. ఇప్పటికే ఈ సినిమాపై భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్లో బిజీగా గడుపుతున్నది. ఈ సినిమా టికెట్ రేట్లను పెంచబోమని, సాధారణ రేట్లకే సినిమాను ప్రదర్శించబోతున్నామని మేకర్స్ సోషల్‌మీడియా ద్వారా వెల్లడించారు. ఏపీలో ఈ సినిమా ధరల్ని పెంచబోతున్నారనే వార్తల్ని చిత్రబృందం ఖండించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో టికెట్ రేట్ల పెంపు కోసం ప్రభుత్వాలకు ఎలాంటి దరఖాస్తు చేయలేదని, సినిమా కంటెంట్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని మేకర్స్ ఆ ప్రకటనలో వెల్లడించారు. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై వై.రవిశంకర్, నవీన్ యెర్నేని ఈ చిత్రాన్ని నిర్మించారు. 8వ తేదీన ట్రైలర్: 'రణబాలి' ట్రైలర్‌ను ఈ నెల 8న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన లభిస్తున్నదని, విజయ్-రష్మిక ఇంటర్వ్యూలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయని మేకర్స్ ఆనందం వ్యక్తం చేశారు.




Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967